RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 241 శనివారం జూన్ 28 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA / ANDHRAPRADESH

# గడ్డిపల్లిలో




# వార్డెన్ లేని హాస్టల్

మనప్రజాప్రతినిధి//గరిడేపల్లి,జూన్27:హుజూర్ నగర్ నియోజకవర్గం, గరిడేపల్లి మండలం, గడ్డిపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ హాస్టల్లో పరిస్థితి.ప్రభుత్వం "అందరూ చదవాలి, అందరూ ఎదగాలి" అనే నినాదంతో విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తోందని చెప్పుకుంటున్న వేళ... షెడ్యూల్ కులాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన హాస్టళ్ల దుస్థితి మాత్రం ఆ మాటలకు పూర్తిగా విరుద్ధంగా ఉంది. మండలంలోని గడ్డిపల్లి లో గల బాలుర వసతి గృహం పరిస్థితి చూస్తే ఎవరికైనా వేదన కలగకమానదు.అక్కడి విద్యార్థులకు కనీస వసతులు లేవు. టాయిలెట్లు ఉన్నా వాటిలో పాత సామాన్లు నింపి గదుల్లా మార్చేశారు. రూములు శుభ్రంగా లేక పిల్లలు వరండాల్లో పడుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాడని, విద్యార్థులు అనారోగ్యానికి గురవుతారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు...అత్యంత విచారకరం ఏమంటే... హాస్టల్‌కు కేటాయించిన వార్డెన్ వారానికి ఒక్కసారి మాత్రమే వచ్చి పోతున్నారని విద్యార్థులే చెబుతున్నారు. వార్డెన్ అసలు గడ్డిపల్లి లో ఉండకపోవడం గమనార్హం. హాస్టల్ బాధ్యత మొత్తం ఒక్క వాచ్‌మన్‌పైనే ఉంది. పిల్లలు వదిలేయబడ్డట్టే జీవించాల్సిన పరిస్థితి. ఇది ప్రభుత్వ అనాసక్తతకు?విజ్ఞానానికి నిదర్శనం కాదు అంటే మరేదిది? హాస్టల్లో కామాటిగా ప్రభుత్వ ఉద్యోగ చేస్తున్న నాగమణి విధులకు హాజరు కాకుండా గత కొంతకాలంగా ప్రైవేటు వ్యక్తులతో రోజువారి కూలీ ఇస్తూ వెట్టి చాకిరి చేస్తున్న ఆమెపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి.ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిధులు కేటాయిస్తున్నామని చెబుతోంది. అయితే ఆ నిధులు ఎక్కడ వాడుతున్నారన్న ప్రశ్నకు మాత్రం సమాధానం లేదు. పేపర్ల మీద వసతుల వివరాలు వ్రాసి పంపడమే తప్ప, నిజ జీవితంలో మాత్రం పిల్లలకు అందరి ద్రాక్షలా మిగిలయి. వెంటనే హాస్టల్‌ను సందర్శించి, పరిస్థితులను సమీక్షించి బాధ్యతల నుండి తప్పిస్తున్న వార్డెన్, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మండల ప్రజలు కోరుతున్నారు

**-హాస్టల్ లో చక్రం తిప్పేది మొత్తం ఒక్క వాచ్‌మన్‌పైనే -ప్రైవేటు వ్యక్తులతో రోజువారి కూలీ ఇస్తూ వెట్టి చాకిరి -విధులకు హాజరుకాని హాస్టల్ వార్డెన్ పై చర్యలు తీసుకోవాలి -మరుగుదొడ్లను స్టోర్ రూములుగా మార్చిన వార్డెన్ -ప్రైవేటు వారితో పని చేస్తున్న కామాటి -వసతి కష్టాలు కనబడవా....? -ఈ వసతి గృహంలో నిత్యం నర కం.. -గడ్డిపల్లి లో ప్రభుత్వ హాస్టల్ పరిస్థితి -హాస్టల్లో ఉండాల్సిన వార్డెన్ లేకపోవడం, ఏసీబీ అధికారులు గుర్తించాలి.-ప్రైవేటు సైన్యంతో నడుపుతున్న వార్డెన్ -వసతి లేకపోవడం వల్లే విద్యార్థులు చదువుపై సరిగా దృష్టి పెట్టలేకపోతున్నారు -సరైన వసతి పారిశుధ్యం లేకపోవడం వల్ల విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతున్నారు. -విద్యార్థుల సంఖ్య అనుగుణంగా గదులు లేక ఇరుకుగా**

**-సంక్షేమ హాస్టల్ లో వసతులు నిల్**

**-మరుగుదొడ్లకు తలుపులు సరిగా లేవు బాత్రూంలో టైల్స్ పగిలిపోయి అధ్వానంగా**

**-అరకొర వసతులతో అధ్వానంగా మారిన హాస్టల్ లో కష్టాలు**

**-ప్రతినిత్యం నరకం చూస్తున్న విద్యార్థులు**

**-విద్యార్థులకు కనీస సౌకర్యం కల్పించడంలో విఫలం**

**-హాస్టల్ విద్యార్థుల అవస్థలు మమ్మల్ని పట్టించుకోండి ఈ వసతి గృహంలో నిత్యం నరకం**

**-గడ్డిపల్లి హాస్టల్లో ఉన్న వార్డెన్ అత్యుత్సాహం**